నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఖమ్మం - వరంగల్ - నల్గొండ
మంగళవారం, 11 ఆగష్టు 2026



కార్మిక, రైతు హక్కులపై
# కేంద్రం దాడి

- కార్పొరేట్ల సేవలో మోదీ ప్రభుత్వం
- కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో.. వందలాది మంది అరెస్ట్

2




## వైద్యం వికటించి విద్యార్థిని మృతి

**వైరా, ఆగస్టు 10 (నినాదం):** వైద్యం వికటించి విద్యార్థిని మృతి చెందిన విషాద ఘటన వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండలం బస్వాపురంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చల్లా రమేష్--మౌనిక దంపతుల కుమార్తె చల్లా హేమశ్రీ (14) స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 8వ తరగతి చదువుతోంది. ఆదివారం జలుబు జ్వరంతో అస్వస్థతకు గురికావటంతో తల్లిదండ్రులు బాలికను స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆర్ఎంపీ చేతికి ఇంజెక్షన్ ఇచ్చిన అనంతరం బాలికకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆటోలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఈసీజీ పరీక్ష నిర్వహించి హిమశ్రీ మృతి చెందినట్లు నిర్ధారించారు. హేమశ్రీకి వైద్యం చేసిన సమయంలో ఆర్ఎంపీ వైద్యుడు మద్యం సేవించి ఉన్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.విద్యార్థిని ఆకస్మిక మృతితో బస్వాపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా తన కుమార్తె మృతికి ఆర్ఎంపి వైద్యుడు కారణమని తండ్రి చల్లా రమేష్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఆర్.ఎం.పి పరారీలో ఉన్నట్టు ఎస్ఐ సూరజ్ తెలిపారు.





దుకాణాల వద్దనే బియ్యం సెల్లింగ్

దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వ సన్న బియ్యం పంపిణీ పథకం !

# దళారులతో డీలర్ల డీలింగ్

రేషన్ డీలర్ల జేబులు నింపుతున్న మూడు నెలల కోటా....!

**కాటా పెట్టుకో క్యాష్ పట్టుకో...**

రేషన్ బియ్యం దళారుల ముఠా కొత్త పంథను ఎంచుకుంది. నిన్న మొన్నటి వరకు దళారుల ముఠా ఇంటింటికి వారు ఏర్పాటు చేసుకున్న సిబ్బందిని పంపించి బియ్యం సేకరించి కొనుగోలు చేసేది. ఇలాంటి విధానానికి దాదాపుగా స్వస్తి పలికిన రేషన్ దందా దళారుల ముఠా నేరుగా రేషన్ డీలర్లతోనే డీలింగ్స్ పెంచుకొని డీల్ కుదుర్చుకొని వారికే డబ్బులు ఇచ్చి పంపిణీ సమయంలో లబ్ధిదారుల కు డబ్బులు చెల్లించే విధంగా ఒప్పం దాలు చేసుకున్నారు. డీలరే బియ్యం పంపిణీ సమయంలో మీ కోటా బియ్యం తీసుకువెళ్తారా లేక దానికి తగినంత డబ్బులు తీసుకుంటారా అంటూ నేరుగా డీలర్ డీలింగ్ చేసి లబ్ధిదారుల నుండి బియ్యాన్ని సేకరించి వారి చేతులకి డబ్బులు ముట్ట చెప్పి సాగనంపుతున్న వైనం. అటు కాటా పెట్టి ఇటు క్యాష్ చేతుల కొట్టి లబ్ధిదారులను బయటికి పంపిస్తున్నారు ఇది ప్రస్తుతం ఇల్లందు మండలంలోని అన్ని రేషన్ దుకాణాల వద్ద దాదాపుగా జరిగే డైరెక్ట్ డీలింగ్ రేషన్ దందా తంతు.

2

ఇల్లందు,ఆగష్టు 10, (నినాదం)

కుంటుపడిన గూడెం అభివృద్ధిని
# గాడిలో పెట్టింది సీపీఐనే

- క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకోం
- అర్హులైన ప్రతి పేదకూ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందించాలి
- కొత్తగూడెం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి
- పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తాం
- ఆటా--పాటలతో సాగిన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర

3





## అంబేడ్కర్ చిత్రపటానికి అవమానమా..?

- ఎంపీడీఓపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- కుల సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్

5

# దళారులతో డీలర్ల డీలింగ్

- దుకాణాల వద్దనే బియ్యం సేలింగ్
- కాటా పెట్టుకో క్యాష్ పట్టుకో...
- రేషన్ డీలర్ల జేబులు నింపుతున్న మూడు నెలల కోటా....!
- దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వ సన్న బియ్యం పంపిణీ పథకం !



**రేషన్ బియ్యం దళారుల ముఠా కొత్త పంథను ఎంచుకుంది. నిన్న మొన్నటి వరకు దళారుల ముఠా ఇంటింటికి వారు ఏర్పాటు చేసుకున్న సిబ్బందిని పంపించి బియ్యం సేకరించి కొనుగోలు చేసేది. ఇలాంటి విధానానికి దాదాపుగా స్వస్తి పలికిన రేషన్ దందా దళారుల ముఠా నేరుగా రేషన్ డీలర్లతోనే డీలింగ్స్ పెంచుకొని డీల్ కుదుర్చు కొని వారికే డబ్బులు ఇచ్చి పంపిణీ సమయం లో లబ్ధిదారుల కు డబ్బులు చెల్లించే విధంగా ఒప్పందాలు చేసుకున్నారు. డీలరే బియ్యం పంపిణీ సమయంలో మీ కోటా బియ్యం తీసుకు వెళ్తారా లేక దానికి తగినంత డబ్బులు తీసుకుంటారా అంటూ నేరుగా డీలర్ డీలింగ్ చేసి లబ్ధిదారుల నుండి బియ్యాన్ని సేకరించి వారి చేతులకి డబ్బులు ముట్ట చెప్పి సాగ నంపు తున్న వైనం. అటు కాటా పెట్టి ఇటు క్యాష్ చేతుల కొట్టి లబ్ధిదారులను బయటికి పంపిస్తున్నారు ఇది ప్రస్తుతం ఇల్లం దు మండలంలోని అన్ని రేషన్ దుకాణాల వద్ద దాదాపుగా జరిగే డైరెక్ట్ డీలింగ్ రేషన్ దందా తంతు.**

ఇల్లందు,ఆగస్టు 10, (నినాదం) :

**దుకాణాల వద్ద రేషన్ సేలింగ్..**

రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయాల్సిన డీలర్లే సేల్స్ మెన్స్ గా అవతారం ఎత్తటం గమనార్హం. ఒక చేతితో లబ్ధిదారులకు చెందాల్సిన బియ్యాన్ని కాటా పెడుతూ మరో చేతితో క్యాష్ అందిస్తుండటం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఈ తీరును చూస్తుంటే ముందస్తుగానే రేషన్ జలార్ల ముఠా డీలర్లతో ఒప్పందం కుదుర్చుకొని వారికి కొంత మొత్తాన్ని ముట్ట చెప్పి దుకాణాల వద్దనే సీలింగ్ కౌంటర్ ని తెరిచారనేది అర్థమవుతుంది. ఇక్కడే దళారులకు సంబంధించిన ముఠా సభ్యులకు కూడా రేషన్ బియ్యం తీసుకున్నట్టుగా అందర్నీ నమ్మిస్తూ లబ్ధిదారులు బియ్యాన్ని డీలర్ కి అమ్మిన వెంటనే ఆ బియ్యం కోటాను స్వేచ్ఛగా అక్కడినుండి వారి అనుకూల ప్రదేశానికి తరలిస్తున్నారు. దీంతో పంపిణీ కేంద్రాలు అన్ని దళారుల సేలింగ్ కేంద్రాలుగా మారిపోయాయి.

**డీలర్ల జేబులు నింపుతున్న మూడు నెలల కోట....**

ప్రభుత్వ లబ్ధిదారులకు ఇబ్బందులు కలగొద్దు అన్న ఉద్దేశంతో ఉచితంగా పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు దఫా పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ఇటు దళారులకు అటు డీలర్లకు మంచి లాభాన్ని చేకూరుస్తుంది. మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కోట డీలర్ల జేబులు నింపుతోందడానికి దుకాణాల వద్దనే నేరుగా సేలింగ్ పెట్టడం ఎందుకు ఒక నిదర్శనం. క్వింటా బియ్యాన్ని అమ్మి పెడితే డీలర్ కి దళారి ముఠా గ్యాంగ్ ఇచ్చే మొత్తం రూ 300 పై మాటే. సాధారణ సమయంలో నెల వారి పంపిణీ చేసేటప్పుడు ఒక్కో డీలర్ 100 క్వింటాలకు పైన బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేస్తుంటారు. అంటే దళారులు డీలర్లకు చెల్లించి మొత్తం రూ 30 వేల నుంచి రూ 50 వేల వరకు ఉంటుంది. ఇక మూడు నెలల కోట ఒకే దఫా లో రావడంతో ఒక్కొక్క డీలర్ ఒక్క నెలలోనే రూ.లక్ష నుండి రూ.1,50,000 వరకు తన జేబులో వేసుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఆయా దుకాణ పరిధిలోని కోటాను బట్టి వీరు జేబులు నిండే వాటా పెరుగుతుంది. డీలర్లకే ఈ స్థాయిలో రేషన్ దందా ముఠా కమిషన్ చెల్లిస్తుంది అంటే వారి లాభాల స్థాయి ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు.

**దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వ లక్ష్యం...**

పేద మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయాలన్న సదుద్దేశంతో రేషన్ షాపుల నుండి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పథకం లబ్ధిదారుల కంటే ఇటు డీలర్లకుఅటు రేషన్ దందా ముఠా సభ్యులకు మేలు చేస్తుందనటానికి అక్రమ రేషన్ బియ్యం దందానే ఇందుకు నిదర్శనం. వందలు 10 శాతం మంది లబ్ధిదారులు మినహా మిగిలిన వారంతా బియ్యాన్ని అమ్ముకునే వారే ఉన్నారు. ది అటు దళారులకు అటు డీలర్లకు కలిసి వస్తుందే తప్ప ప్రభుత్వానికి ప్రభుత్వ లక్ష్యానికి ఏ మాత్రం మేలు చేయటం లేదు. ఇదంతా సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యం దళారులు డీలర్ల పై ఉన్న ఉదాసీనత మూలానే జరుగుతుందనేది అర్థమవుతుంది అధికారులు ఇప్పటికైనా మేలుకొని అటు ప్రభుత్వా లక్ష్యాన్ని నీరుగార్చకుండా దుర్వినియోగం చేయకుండా దళారుల ముఠాన్ కట్టడి చేసేందుకు డీలర్లపై నిఘా పెడితే ఈ అక్రమ రేషన్ దందాకు చెక్ పెట్టవచ్చు.

# కార్మిక, రైతు హక్కులపై కేంద్రం దాడి

- కార్పొరేట్ల సేవలో మోదీ ప్రభుత్వం
- కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో.. వందలాది మంది అరెస్ట్



కొత్తగూడెం, ఆగస్టు 10(నినాదం)

కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా దాడి చేస్తోందని, కార్పొరేట్ల సేవలో తరిస్తూ ప్రజల హక్కులను హరిస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డి, ఏఐకేఎంఎస్ నాయకులు సురేందర్ ఊక్లా, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విశ్వంశెట్టి పూర్ణచంద్రరావు, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి జలీల్, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ విమర్శించారు.కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్‌లో జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు.దేశంలోని బొగ్గు బ్లాకులు, అటవీ సంపద, రైల్వేలు, రహదారులు తదితర ప్రభుత్వ రంగ ఆస్తులను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చట్టాన్ని తీసుకురావాలని, కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు."కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడండి.. లేదంటే మోదీ ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జీడీపీ పెంచుతామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారాన్ని మోపిందని నాయకులు విమర్శించారు.సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను నిరాకరిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు.

**రహదారిపై బైఠాయింపు.. వందలాది మంది అరెస్ట్**

జైల్‌భరోలో భాగంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్‌లో వందలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు రహదారిపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు ఆందోళనకారులు, సంఘాల నాయకులను అరెస్ట్ చేసి త్రీటౌన్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సీతారామయ్య, టీయూసీఐ నాయకులు గోపాలరావు, ఐఎన్‌టీయూసీ నాయకులు నాగభూషణం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ఎస్‌కేఎం నాయకులు అమర్లపూడి రాము, మధు, సీఐటీయూ నాయకులు లిక్కి బాలరాజు, భూక్య రమేష్, దొడ్డ రవి, సత్య, ఏఐకేఎస్ నాయకులు కొండబోయి వెంకటేశ్వర్లు, కోబల్, కున్సోత్ ధర్మ, వీర్ల రమేష్, తిరుపతిరావు, వెంకట్రావు, తులసిరామ్, ఏఐటీయూసీ నాయకులు జమలయ్య, ఎస్‌కేఎం నాయకులు బుర్ర వెంకన్న, కల్తీ వెంకటేశ్వర్లు, కుమార్, సంజీవ్, ప్రసాద్, ఆదిలక్ష్మి, మంగమ్మ, ఉమా, జ్యోతి, లక్ష్మి, ఇందిర, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

**ఎంపీడీవో డి.బాలరాజు**



గుండాల, ఆగస్టు 10 (నినాదం):

చేయూత పెన్షన్లకు అర్హత కలిగిన వారు ప్రస్తుతం అందుబాటులో ఉన్న దరఖాస్తు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని గుండాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఆదాయ ప్రమాణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు (ఖీజ), వయస్సు ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం నకలు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు జత చేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ స్పష్టంగా ఉండాలని అధికారులు సూచించారు.ప్రత్యేక కేటగిరీలకు చెందిన దరఖాస్తుదారులు అదనపు ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులు కనీసం 40 శాతం వైకల్యాన్ని నిర్ధారించే సదరం ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. డయాలసిస్, ఫైలేరియా రోగులు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల చికిత్స ధ్రువీకరణ పత్రం, కల్లు గీత, చేనేత కార్మికులు సంబంధిత సహకార సంఘం సభ్యత్వ గుర్తింపు కార్డు, సింగిల్ మహిళలు తహశీల్దార్ లేదా ఎంపీడీఓ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం అందజేయాలి. చేయూత పెన్షన్‌కు అర్హత పొందేందుకు తెలంగాణ రాష్ట్ర శాశ్వత నివాసిగా ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు. కుటుంబానికి గరిష్టంగా 3.5 ఎకరాల మాగాణి లేదా 7.5 ఎకరాల మెట్ట భూమి మాత్రమే ఉండాలి. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి లేదా ఆదాయపు పన్ను చెల్లింపుదారు అయి ఉండకూడదని అధికారులు తెలిపారు.అర్హత ఉన్న వారు గ్రామ పంచాయతీ లేదా ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి, అవసరమైన ధ్రువపత్రాలను జత చేసి పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలి. అనంతరం దరఖాస్తులను పరిశీలించి ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి, ఎంపీడీఓ కార్యాలయానికి ఆన్‌లైన్ ద్వారా పంపిస్తారు. జిల్లా కలెక్టర్, రాజు-రా అధికారుల ఆమోదం అనంతరం అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ సొమ్ము జమ అవుతుందని తెలిపారు.



## వ్యక్తిగత కక్షలతో అసత్య ప్రచారాలు చేయొద్దు

గుండాల, ఆగస్టు 10 (నినాదం):

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చీమలగూడెం, రోళ్లగడ్డ, దేవళ్ళగూడెం తదితర గ్రామాల రైతులు మాట్లాడుతూ రైతులకు పెట్టుబడులు అందిస్తూ అండగా నిలుస్తున్న వ్యక్తి పై వ్యక్తిగత కక్షలతో అసత్య ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయా గ్రామాల రైతులకు పెట్టుబడులు అందిస్తూ అండగా నిలుస్తున్నారని రైతులు తెలిపారు. ఇతర వ్యాపారస్తులు ధాన్యానికి ఎంత రేటు చెల్లిస్తారో, అదే విధంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెట్టుబడులు పెడుతున్న ఒక వ్యక్తి పైనే ఇటీవల ఒక పార్టీ పేరుతో పలు ఆరోపణలతో కర పత్రం ప్రచురించారని, అందులోని విషయాలను నమ్మవద్దని రైతులు కోరారు. వ్యక్తిగత కక్షలతో ఇలాంటి ప్రచారాలు చేయడం వల్ల ఎన్నో సంవత్సరాలుగా రైతులకు పెట్టుబడులు అందిస్తున్న వ్యక్తి మనస్తాపానికి గురయ్యారని. ఇలాంటి పరిస్థితుల్లో ఇకపై పెట్టుబడులు పెట్టకూడదనే ఆలోచనలో ఉన్నారని రైతులు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎన్నో సంవత్సరాలుగా పెట్టుబడులు అందిస్తున్నారు. ఇకపై కూడా యథావిధిగా పెట్టుబడులు కొనసాగించాలని చీమల గూడెం, రోళ్లగడ్డ, దేవళ్ళగూడెం గ్రామాల రైతులు కోరారు.

## శంభులింగేశ్వరుడి సన్నిధిలో బొల్లం మల్లయ్య యాదవ్ ప్రత్యేక పూజలు

కోదాడ/మేళ్లచెరువు, ఆగస్టు 10(నినాదం):



వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ మేళ్లచెరువు గ్రామంలోని ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో త్రయోదశి ప్రదోషకాల నందీశ్వర అభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నందీశ్వరునికి అభిషేకం నిర్వహించి, ఇష్టకామేశ్వరి సమేత శంభులింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# మణుగూరులో రాస్తారోకో.. స్తంభించిన ట్రాఫిక్

**మణుగూరు ఆగస్టు 10 (నినాదం):**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మణుగూరు పట్టణంలో సోమవారం రాస్తారోకో నిర్వహించగా, ట్రాఫిక్ స్తంభించి తీవ్ర అంతరాయం ఏర్పడింది. నిరసన కార్యక్రమంలో సిపిఐ, దాని అనుబంధ సంస్థ ఏఐటియుసి, ఎం సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూనినాదాలు చేస్తూ జెండాలు పట్టుకుని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, టి యు సి ఐ నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి వాణిజ్య ఒప్పందాలను చేస్తుందని వారు ఆరోపించారు. దేశానికి వెన్నుముక రైతు అని చెప్పినటువంటి కేంద్ర ప్రభుత్వము, నేడు రైతుకు గిట్టుబాటు ధర లేకుండా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా విత్తనాలు కు అధిక రేట్లు పెంచుతూ, యూరియా రేట్లు రెట్టింపు చేస్తూ రైతులను అణిచివేస్తుందని వారు ఆరోపించారు. ఆరుకాలం కష్టపడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర కల్పించకుండా, మధ్య



దళారిలు దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. జాతీయ ఉపాధి హామీ పథకం 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని రోజువారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని ఒకవైపు ఆందోళన చేస్తుంటే ఉన్న పథకాన్ని రద్దుచేసి, రాంజీ పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనిని వెంటనే రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ 2020 చట్టం రద్దు చేయాలని పంటకి గిట్టుబాటు ధరలు కల్పించాలని వాటికి న్యాయబద్ధంగా చట్టం చేయాలని, అలాగే రుణమాఫీ పంటల బీమా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్త ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జెక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, రాంగోపాల్ సోంది కుటుంబరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు దండగల బాబు, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, వేరుపుల నరేష్, తోట రమేష్, కోడిమల సుజాత కొత్త పెళ్లి సీతారాములు కన్నబోయిన ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## కుంటుపడిన గూడెం అభివృద్ధిని

# గాడిలో పెట్టింది సీపీఐనే

- క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకోం
- అర్హులైన ప్రతి పేదకూ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందించాలి
- కొత్తగూడెం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి
- పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తాం
- ఆటా--పాటలతో సాగిన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర



**కొత్తగూడెం, ఆగస్టు 10(నినాదం)**
కుంటుపడిన కొత్తగూడెం ప్రాంత అభివృద్ధిని గాడిలో పెట్టింది సీపీఐ మాత్రమేనని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించి, అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు.సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి కార్మిక ప్రాంతాల్లో ఉత్సాహంగా కొనసాగింది. ఆటా--పాటలతో సాగిన యాత్రలో భాగంగా రైల్వే స్టేషన్ సెంటర్, ఎంజీ రోడ్డు, సూర్య ప్యాలెస్ రోడ్, సింగరేణి హెడ్ ఆఫీస్, ఎసీబీ నగర్, రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప సెంటర్లలో సభలు నిర్వహించారు. యాత్ర రథసారథిగా సాబీర్ పాషా పాల్గొని ప్రసంగించారు.



**జీవో 76 అమలు చేయాల్సిందే**

ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకునేది లేదని సాబీర్ పాషా హెచ్చరించారు. పట్టాల జారీ ప్రక్రియ ఏమైందో పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా రామవరం, సింగరేణి ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు తక్షణమే పొజెషన్ సర్టిఫికెట్లు జారీ చేసి, యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు.ఇళ్ల స్థలాలు, ఇళ్ల క్రమబద్ధీకరణ సాధించే వరకు సీపీఐ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**మౌలిక వసతులకు నిధులు విడుదల చేయాలి**

కొత్తగూడెం నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని సాబీర్ పాషా కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి సహకరించాలని అన్నారు. సింగరేణి ప్రాంతాలను సీఎస్ఆర్ నిధులతో సమగ్రంగా అభివృద్ధి చేయాలని, కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థ అభివృద్ధికి దశాబ్దాలుగా శ్రమించిన మాజీ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, సంస్థపై ఆధారపడిన కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను కూల్చివేసి వారిని నిర్వాసితులను చేసే ప్రయత్నాలను సింగరేణి యాజమాన్యం విరమించుకోవాలని హెచ్చరించారు.

**ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం**

కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సాబీర్ పాషా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తూ, సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న పాలకుల విధానాలను ప్రశ్నిస్తామని, ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం, కార్మికులు--రైతుల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం ప్రజల మధ్య ఉంటుందని తెలిపారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి. వీరస్వామి, ఎస్.కే. ఫహీం, ప్రజాసంఘాల నాయకులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, ప్రజాప్రతినిధులు బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దుర్గయ్య, సుధాకర్, మునిగడప పద్మ, శంకర్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, యూసుఫ్, గట్టయ్య, ఖయూమ్, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం చేరుకున్న సీపీఐ ప్రజా చైతన్య యాత్ర

### ఘన స్వాగతం పలికిన 24వ డివిజన్ సీపీఐ శ్రేణులు

**కొత్తగూడెం, ఆగస్టు 10(నినాదం)**
సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర సోమవారం కొత్తగూడెం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా 24వ డివిజన్ సీపీఐ శాఖ ఆధ్వర్యంలో యాత్రకు పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళలు, బస్తీ వాసులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ గణేష్ పాల్గొన్నారు. వారిని 24వ డివిజన్ కార్యదర్శి గట్టయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ధనలక్ష్మి, ఏఐటీయూసీ నాయకుడు క్రిస్టోఫర్, శాఖ కార్య దర్శి రవి కిరణ్, భాను, సీపీఐ యువజన నాయకులు బాబ్లు, కుమార్, సందీప్, బంటి, సమయ్య, మిను, సిద్ధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ మహిళా నాయకులు, స్థానిక బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రజా చైతన్య యాత్రకు మద్దతు తెలిపారు.ప్రజా సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ప్రజా చైతన్య యాత్ర లక్ష్యమని తెలిపారు.



## ఘనంగా శివశంకర్ జయంతి వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 10 (నినాదం):**
బిసి అభ్యున్నత కోసం నిరంతరం కృషిచేసిన జాతీయ నాయకుడు. న్యాయ కోవిదుడు దివంగత పుంజాల శివశంకర్ జయంతిని మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఆ సంఘం భవన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా శివశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. కేంద్ర మంత్రిగా.. న్యాయవాదిగా.. బీసీ ఉద్యమకారుడిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.. ఆయన ఆశయ సాధన కోసం బీసీలంతా ఐక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేటర్ రావి రాంబాబు, భీమా శ్రీవల్లి శ్రీధర్, సంఘం బాధ్యులు లింగాల గోపాలకృష్ణ., బండారి రుక్మాంగాధర్, బండి విజయభాస్కర్, జోగం తారక్, కందుకూరి గణేష్, శేఖర్, సత్యనారాయణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పై జాతీయ జెండా ఏగర వేసిన వార్డు మెంబెర్ పెరిక స్వర్ణలత కిరణ్ కుమార్

**తల్లాడ, ఆగస్టు 10(నినాదం)**
తల్లాడ మండల కేంద్రంలో హర్ గర్ తిరంగా పాతకా కార్యక్రమం ను వార్డు మెంబెర్ స్వర్ణలత, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ కుమార్ దంపతులు ఘనంగా నిర్వహించారు. భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రజలందరూ తమ ఇంటి పై జాతీయ జెండా ఎగుర వేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దేశ వ్యాప్త పౌర ఉద్యమం ఆగస్టు 10 వ తారీకు నుంచి ప్రారంభం అయి 15 వ తారీకు వరకు అన్ని మండల కేంద్రాల్లో మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖుల విగ్రహాలను పరిశుభ్రం చేయటం మరియు మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం.ప్రతి పౌరుడి లో దేశ భక్తి భావాలను పెంపొందించడం.మన జాతీయ తీవర్ణ పతకం పై ప్రతి ఒక్కరికీ గౌరవన్నీ చాటే టట్లు చేయడం. స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోధీ పిలుపునిచ్చారు అని యువత విద్యార్థులు మరియు రాజకీయ నేతలు స్వచ్ఛందంగా తిరంగా యాత్రలో పాల్గొనాలి అని అన్నారు.



# కార్మికుల జైల్ భరో కార్యక్రమం
# హుజుర్నగర్ లో విజయవంతం

### అరెస్టులతో భయపడేది లేదు కార్మికుల పోరాటం ఉధృతం చేస్తాం

**హుజూర్‌నగర్, ఆగస్టు 10 (నినాదం):**
భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ హుజూర్నగర్ ఇందిరా సెంటర్‌లో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు. జైల్ భరో కార్యక్రమానికి సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం, స్వతంత్ర భవన నిర్మాణ ,కార్మిక సంఘం, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. జైల్ భరో కార్యక్రమంలో నిరసన తెలిపిన కార్మికులను హుజూర్‌నగర్ ఎస్సై నరేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జంజనం కోటేశ్వరరావు, కొమర రాజు, ధనావత్ నెహ్రూ, షేక్ సత్తార్, మహిళా కన్వీనర్ ములకలపల్లి పద్మ, డివైఎఫ్ఐ జిల్లా



కార్యదర్శి నవీన్ కాక తదితరులు ఉన్నారు. అరెస్టులతో భయపడేది లేదని, కార్మికుల న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, ఏఐటి యుసి అనుబంధం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి ప్రసాద్, స్వతంత్ర భవన్ నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు షేక్ సైదా, మాట్లాడు తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుస రిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జైల్ భరో కార్యక్రమంలో నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం ద్వారా కార్మికుల పోరాట పటిమ మరింత స్పష్టమైందని సిఐటియు నాయకులు తెలిపారు. అరెస్టులు కార్మిక ఉద్యమాన్ని అణచివేయలేవని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి కొమర రాజు, నకిరేకంటి అంజయ్య, కంచుపాటి రాంబాబు, ఉపతల రామకృష్ణ, షేక్ నాగుల్ మీరా, చింతల వీరబాబు, చల్లా జయకృష్ణ, స్వతంత్ర భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు షేక్ సైదా, బంక శ్రీనివాసరెడ్డి, వినాయక రావు, కే. ఏలియా, నాగుల్ మేరా మన్యం సైదులు , ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి ప్రసాద్, అధ్యక్షులు ముడుసు పాపారావు, మేడం రాము, కందుల బిక్షం బొప్పశీ రాజు, వీరస్వామి బండారు స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ వీడీసీ చైర్మన్ రెడ్డెం రామక్రిష్ణారెడ్డిని సన్మానించిన స్నేహితులు

**తల్లాడ,ఆగస్టు 10(నినాదం )**
తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డెం రామకృష్ణారెడ్డిని తన తోటి పదవ తరగతి విద్యార్థులు సన్మానంచేశారు. సోమవారం నారాయణపురంలోని ఆయన నివాసం వద్ద పూర్వ విద్యార్థులు ఒక్కటై రామకృష్ణారెడ్డిదంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ తమతో కలిసి చదివిన స్నేహితునికి ఈ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో తల్లాడ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో స్నేహితులు సీనియర్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ దుగ్గిదేవర అజయ్ కుమార్, జమలయ్య, ఉదయశ్రీ, శ్రీనివాసరావు, రమేష్, భాస్కర్ రావు, శివరామచంద్రమూర్తి, వెంకటేశ్వర్లు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ,ఆగస్టు 10(నినాదం )**
నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ నల్లబెల్లి గ్రామం లో జరిగింది ఈ కార్యక్రమం కి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి తో తనకున్న అనుబంధాన్నిస్మరించుకుంటూ, ఆయన అకాల మరణం పార్టీకి, ఉద్యమ సహచరులకు, అభిమానులకు తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లం వేణు టీ న్యూస్ రిపోర్టర్ సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కదం తొక్కిన ఎర్ర దండు

- ములకలపల్లి లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారో
- మోడీ ప్రభుత్వంపై ఐక్య ఉద్యమాలు చేయాలి

**ములకలపల్లి, ఆగస్టు 10 (నినాదం ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లో బి జే పీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాల పై ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాపితంగా జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ములకలపల్లి ప్రధాన కూడలిలో ప్రధాన రహదారిపై భారీ రాస్తారో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. దేశంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ బడా పారిశ్రామిక పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తుందని అన్నారు. ఎరువుల బుకింగ్ యాప్ ను తీసుకువచ్చి దేశ రైతాంగాన్ని ఇబ్బందులు,కష్టాల్లోకి నెడుతుందని విమర్శించారు. ఎరువుల బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దు



చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు కారణంగా రైతులు పంటలు నష్టపోతున్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రైతాంగ సమస్యలను పరిష్కారించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఆమెరికతో వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ దేశ ప్రజా సమస్యలు కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను గుత్తా పెట్టుబడిదారులకు అప్పుజెప్పి దేశ ప్రజలకు అన్యాయం చేస్తుందని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల పోట్టను కొట్టే ప్రయత్నం చేస్తున్నా బిజెపి ప్రభుత్వ కుట్రను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బీజీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాల పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు హరిస్తే చూస్తు ఊరుకునేది లేదని హెచ్చరించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. రోడ్డుమీద ధర్నా నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేసి పోలీసులు తీసుకెళ్లడంతో అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామక్రిష్ణ,అఖిల భారత రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,టిఏజిఎస్ జిల్లా అధ్యక్షుడు గౌరీ నాగేశ్వరరావు,సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బ ధనలక్ష్మి,రైతు సంఘ మండల కార్యదర్శి యర్లగొర్ల రామారావు,ఏఐకెఎస్ మండల కార్యదర్శి వూకంటి రవికుమార్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాలోతు రావూజ,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,గోపగాని లక్ష్మీనరసయ్య,బుగ్గా వెంకట నర్సమ్మ,గడ్డం వెంకటేశ్వర్లు,కుంజా రాంమూర్తి,కీసరి వెంకట్రావ్,సామిని,వినోద్,సైదమ్మ,కోర్సా వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుమీద ధర్నా నిర్వహిస్తున్న నాయకులను స్థానిక ఎస్సై మధు ప్రసాద్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంతో అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని స్టేషన్ ముందు డిమాండ్ చేశారు.



# సింగరేణి కార్మికులను మోసం చేసిన ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు

## టీఎస్ యుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య



**భూపాలపల్లి ఆగస్ట్ 10 (నినాదం ) :**
సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీలు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమయ్యాయని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (టీఎస్‌యూఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య విమర్శించారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని 'బాతల రాజన్న భవన్' లో గల టీఎస్‌యూఎస్ కార్మిక సంఘం కార్యాలయంలో దాసరి జనార్ధన్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎస్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు నీరేటి రాజన్న హాజరయ్యారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ నెలతో సింగరేణి ఎన్నికల గడువు ముగియనున్నా, గెలిచిన కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశాయి. తమ స్వార్థం, ఆర్థిక ప్రయోజనాల కోసం పైరవీకారులుగా మారి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశాయి. వైద్య పరీక్షల విభాగానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని వైద్యపరంగా అనర్హుడిగా ప్రకటించి, వారి వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నెరవేరలేదు. పెండింగ్‌లో ఉన్న మారు పేర్ల సమస్యలు, నిఘా విభాగం కేసులను పరిష్కరించలేదు. కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయలేదు. ఆదాయ పన్ను మినహాయింపు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారు. నూతన గనులను తెరిచి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సింగరేణి అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు, జోక్యం పెరిగిపోవడంతో అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మళ్లీ ఓట్లు దండుకోవడానికి వస్తున్న ఈ సంఘాల నాయకులను గనులపై కార్మికులు నిలదీయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా టీఎస్‌యూఎస్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాళ్లబండి బాపు, రత్నం కిరణ్, నామల శ్రీనివాస్, సలీం, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ రాక్షస పాలనపై ఐక్య పోరాటం



**వేములపల్లి, ఆగస్టు 10(నినాదం):**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సాగిస్తున్న రాక్షస పాలనపై ప్రజలందరూ ఐక్యమై యుద్ధం ప్రకటించాలని ప్రజా సంఘాల బాధ్యులు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన రాస్తారోకో నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం, రైతాంగం, సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను దారుణంగా కాలరాస్తోందని మండిపడ్డారు. శ్రమజీవుల రక్షణ కోసం ఉన్న చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించారని ఆవేదన చెందారు. విద్యుత్ సంస్కరణల చట్టం, కొత్త విత్తన చట్టాల పేరుతో మొత్తం వ్యవసాయ రంగాన్ని పెద్ద కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి వి బి జి రాంజీ పేరుతో క్రొత్త పథకాన్ని తీసుకురావడం వల్ల దేశంలోని 30 కోట్ల మంది వ్యవసాయ కార్మికుల బతుకులు రోడ్డున పడ్డాయని నిరసన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను, గెలిపించిన కార్మికులను మోసం చేస్తున్న పాలక వర్గం ప్రజా వ్యతిరేక శక్తులుగా మారిపోయాయని ధ్వజమెత్తారు. చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని ఆగస్టు 10న దేశవ్యాప్తంగా చేపట్టిన జైల్ భరో కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లిలో నిర్వహించిన ఈ మహా సమీకరణం కార్మికులు, రైతుల జీవనోపాధి హక్కుల పరిరక్షణకు నాందిగా నిలుస్తుందన్నారు. పెరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు ప్రజల ఆగ్రహాన్ని హెచ్చరికగా పంపుతున్నట్లు పేర్కొన్నారు. స్కీమ్ వర్కర్లందరినీ తక్షణమే ఉద్యోగాల్లో పర్మినెంట్ చేయాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేస్తూ 26000 రూపాయల వేతనాన్ని అందించాలని కోరారు. ప్రమాదాలకు గురవుతున్న హమాలీ వర్కర్లకు తగిన ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని, ఉపాధి హామీని బలోపేతం చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణను విరమించుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాధూరి శశిధర్ రెడ్డి, పాల్వాయి రామ్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఐద్వా జిల్లా నాయకురాలు శీలం పద్మ, సిఐటియు మండల నాయకులు కోడి రెక్క వెంకన్న, రైతు సంఘం మండల నాయకులు, ఆశా సంఘం అధ్యక్ష కార్యదర్శులు విగ్నేశ్వరి, నాగమ్మ, ఝాన్సీ, కౌసల్య, లక్ష్మి, వెంకటేశం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయండి



**ఆళ్ళపల్లి, ఆగస్టు 10 ( నినాదం);**
మండల కేంద్రంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికుల హక్కులను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి అని కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లపల్లి మండల సిపిఐ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల సౌకర్యాలపై దాడి చేస్తూ యాజమాన్య వర్గాలకు ప్రయోజనం కలిగించే విధంగా 2025 నవంబరు 21న నాలుగు లేబర్ కోడ్ లను అమలు పరిచారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో కార్మికులు, ఉద్యోగులపై పనిభారం పెరగడంతో పాటు జీతభత్యాలు పెరుగుదల, ఉద్యోగ భద్రత పై నియంత్రణ ఏర్పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అమలును నిరుకారుస్తున్న ఈ నాలుగు లేబర్ కోడ్ లను దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తునాయని , కార్మిక హక్కులకు భంగం కలిగించే ఈ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ డిమాండ్ చేశారు. ఐకెపి , వివో ఏ, అంగన్వాడి, ఆశ , మిడ్ డే మీల్స్ వంటి కార్మికులపై 8 గంటల పనికి 12 గంటలకు పని భారం పడుతుంది అని కార్మికులు వాపోయారు. ప్రభుత్వ గౌరవ వేతనం 18,500 నుండి 26వేల రూపాయల వరకు ఇవ్వాలని వివో ఏ మండల అధ్యక్షులు దొడ్డి రాము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొమరం హనుమంతరావు ఐకెపి బోజమ్మ సుభద్ర,జయశ్రీ,శిరీష జి పార్వతి సుభద్ర,కోటమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి పి.శివశంకర్ జయంతి వేడుకలు

**కమలాపూర్,ఆగస్టు 10 (నినాదం)**
మాజీ కేంద్రమంత్రి, మాజీ గవర్నర్ పి.శివశంకర్ 97వ జయంతి వేడుకను కాంగ్రెస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శివశంకర్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి సలహాదారుగా పనిచేయడంతో పాటు కేంద్రంలో పలు మంత్రి పదవులు, వివిధ రాష్ట్రాల్లో గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. పేదరికం నుంచి వచ్చిన శివశంకర్ న్యాయశాస్త్రంలో పట్టా పొంది ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.బీసీల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని, బీసీలకు రిజర్వేషన్ల కల్పన కోసం కృషి చేశారని తెలిపారు. న్యాయవ్యవస్థలోనూ బీసీలకు ప్రాధాన్యత కల్పించే విధానాల కోసం ఆయన పనిచేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని శివశంకర్ తన జీవిత పుస్తకంలో పేర్కొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్ కొండ తిరుపతి, నారాయణ రెడ్డి,కెత్తే రవి, శ్రీదర్,ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## బోర్లగూడెం అభివృద్ధికి నిధులు కేటాయించాలి


### మంత్రికి వినతిపత్రం అందజేసిన సర్పంచ్

**మహాముత్తారం, ఆగస్టు 10 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తార మండలం బోర్లగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోరుతూ బోర్లగూడెం సర్పంచ్ అజ్మీరా ధరంసింగ్ నాయక్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. బోర్లగూడెం బస్టాండ్ నుంచి నర్సింగాపూర్ బస్టాండ్ వరకు రూ.4.50 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్, పాఠశాల నుంచి ఆర్అండ్‌బీ రోడ్డు వరకు సైడ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ కేంద్రం-1కు నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. బోర్లగూడెంలో తొలి, రెండో విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని, గ్రామంలోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో పలువురు పూరి గుడిసెల్లో, పాలిథిన్ కవర్ల కింద నివసిస్తున్నారని ధరంసింగ్ నాయక్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి 100 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

## అంబేద్కర్ చిత్రపటానికి అవమానమా..?

### ఎంపీడీఓపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### కుల సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్



**మహాముత్తారం, ఆగస్టు 10 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచిన తీరుపై కుల సంఘాల జేఏసీ, అంబేద్కర్ వాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని గౌరవప్రదమైన స్థానంలో ఏర్పాటు చేసి, అంబేద్కర్ చిత్రపటాన్ని పక్కన ఉన్న పాత టేబుల్‌పై ఉంచడం అవమానక రమని జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానిం చారని ఆరోపిస్తూ సంబంధిత అధికారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అధికారి ఇలాంటి చర్యలకు పాల్పడటం ఆందోళనకరమని, ఎంపీడీఓను వెంటనే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ తక్షణమే స్పందించి వాస్తవాలను పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేపడతామని పూల్ సింగ్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్, కో-కన్వీనర్ రామగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

- గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలి
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలి
- రైతులకు ఎరువులపై యాప్ రద్దు చేయాలి
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**వైరా, ఆగస్టు 10, (నినాదం):**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని, రైతులకు యూరియా డిఏపి ఎరువులు పై యాప్ రద్దు చేయాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, రైతు, కార్మిక, వ్యవ సాయ కూలీల వ్యతిరేక విధానాలపై సోమవారం దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో భాగంగా వైరా రింగ్ రోడ్ సెంటర్లో పలు రాజకీయ పక్షాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా హాజరైన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమానికి సిపిఎం వైరా డివిజన్ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక చట్టాలను, సాధించుకున్న హక్కులను కొనసాగించాలని, రైతుల గిట్టబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు అనంతరం సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇదేవిధంగా ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, మాస్ లైన్ నాయకులు లాల్ మియా, యలదండి బాబు, పాశం అప్పారావు, ఎఐటియుసి నాయకులు గారపాటి అశోక్, సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కొంగర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, బొంతు సమత, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరావు, పైడిపల్లి సాంబశివరావు, కిలారు శ్రీనివాసరావు, భత్తుల ప్రమీల, తోట కృష్ణవేణి, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, కామినేని రవి, బెజవాడ వీరభద్రం, మల్లెంపాటి రామారావు, రాచబంటి బత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, కంసాని మల్లికాంబ, చావా కళావతి, కురుకుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాదరావు, ఇమ్మడి సుధీర్, మాటపోతుల చిన్న, పారుపల్లి శ్రీనాథ్, అమరనేని కృష్ణ, ఒర్సు సీతారాములు, దామా వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, బండారు రామారావు, దేవుళ్ళ కృష్ణ, వల్లెపు కొండలు, దొంతెబోన గంటమ్మ, షేక్ హుస్సేన్ బి, ద్రోణాదుల నాగేశ్వరరావు, షేక్ బిలాల్, మామిళ్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# 36 ఏళ్ల తర్వాత ఒక్కటైన చిన్ననాటి స్నేహితులు..

- దమ్మపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..
- జ్ఞాపకాల పల్లకిలో ఉత్సాహంగా మారిన పాఠశాల ఆవరణం...

**దమ్మపేట, ఆగస్టు 10(నినాదం)**
:నిన్నటివరకు యాంత్రిక జీవనం.. బాధ్యతల నడుమ పరుగుల లంకె.. కానీ ఆ వేదికపై మాత్రం అందరూ మళ్లీ ముప్పై ఆరేళ్ల క్రితం నాటి చిరుప్రాయపు బాల్య స్నేహితులయ్యారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ఆనందబాష్పాలు రాల్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1989-90 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సోమవారం స్థానిక వాసవి క్లబ్ భవన్ నందు ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థి షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో నాటి మిత్రులంతా ఒకచోటికి చేరి సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాల జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు.

**ఆదర్శ తండ్రి భోగిం సత్యానికి ఘన సన్మానం**



సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం సందర్భంగా దమ్మపేట మండల కేంద్రానికి చెందిన జిసిసి హమాలీ కూలీ భోగిం సత్యంను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆర్థిక ఇబ్బందుల్లోనూ సత్యం అధైర్యపడకుండా తన ముగ్గురు కుమార్తెలను కష్టపడి చదివించి, సమాజంలో ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో నిలబెట్టారు. ఒక తండ్రిగా ఆయన సాధించిన విజయానికి, చూపిన ఆదర్శానికి గుర్తుగా శాలువా కప్పి, మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం భావోద్వేగంగా మాట్లాడుతూ.. స్థానిక విద్యావంతులను గౌరవిస్తూ, శ్రమను గుర్తించి తనను సన్మానించిన షేక్ కాసింతో పాటు 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**జ్ఞాపకాల పల్లకిలో.. భవిష్యత్ సేవా బాధ్యతల్లో..**

సుమారు 36 సంవత్సరాల క్రితం విడిపోయిన స్నేహితులంతా ఒకరినొకరు పేరుపేరునా పలకరించుకుంటూ చిన్ననాటి మధుర స్మృతులను, క్లాస్ రూమ్ ముచ్చట్లను గుర్తుచేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. ప్రస్తుతం తామంతా వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ, తమను ఈ స్థాయికి చేర్చిన మాతృ సంస్థ (స్కూల్) అభివృద్ధికి, అలాగే పేద విద్యార్థుల చదువులకు తమ వంతు సాయం అందించాలని ఈ సందర్భంగా తీర్మానించారు. అనంతరం మహిళా పూర్వ విద్యార్థినులకు నిర్వాహకులు ప్రత్యేక ఆత్మీయ జ్ఞాపికలను అందజేశారు. ఈ మధుర కలయికలో పూర్వ విద్యార్థులు జటా వల్లభుల రాజ్యలక్ష్మి, భానుమతి, ధారా వెంకటేశ్వర్ రావు, ధారా వెంకట రామారావు, మారం సుబ్బారావు, ఖండవల్లి యుగంధర్, బుర్రి సత్యనారాయణ, ప్రసాదు, ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఏజెన్సీ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు.

**ఆళ్ళపల్లి, ఆగస్టు 10:(నినాదం)**
ఆళ్ళపల్లి మండలంలో మారుమూల గ్రామాలలో వైద్య సేవలను ముమ్మరం చేశారు. ఇటీవల జ్వర మరణాలు నమోదు కావడంతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న రోగులను గుర్తించి, వారి నుంచి రక్తపూతలు సేకరించడంతో పాటు మలేరియా తక్షణ నిర్ధారణ పరీక్షలు వేగవంతంగా నిర్వహించారు. సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరిశీలించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి 'డ్రై డే' పాటించి, నిల్వ ఉన్న నీటిని తొలగించే డివాటరింగ్ ప్రక్రియ చేపట్టారు. ఆయా ప్రాంత ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యం మరియు తాగునీటి శుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయక నర్సింగ్ మిడ్‌వైఫ్‌లు రమణ కుమారి, సుగుణ ఆరోగ్య సహాయకుడు మంకిడి నరేష్ మరియు ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.



## వనభోజనాలకు తరలిన ఫ్యామిలీ ఫ్రెండ్స్

**ఫ్యామిలీ ఫ్రెండ్స్ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్**

**తొర్రూరు, ఆగస్టు 10:(నినాదం)**
కలసి ఉంటే కలదు సుఖం అని సంతోషం అని ఫ్యామిలీ ఫ్రెండ్స అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు తరగిపోతున్న నేటి సమాజంలో ఫ్రెండ్స అంతా ఒక కుటుంబం గా ఏర్పడి కష్టసుఖాలను సుఖ సంతోషాలను పంచుకుంటున్నారు. ఫ్యామిలీ ఫ్రెండ్స అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు పిల్లలతో సహా కలిసి ఆషాడమాస వనభోజనాలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక భారత్ గ్యాస్ నిరంజన్ రెడ్డి తోటలో ప్రకృతిలో సేదతీరుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబ సభ్యులందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు ఉదయమే టిఫిన్‌ని పర్యావ పరిరక్షణ కోసం స్టీల్ ప్లేట్లలో ఆరగించారు. అదేవిధంగా మధ్యాహ్నం చక్కటి విందు భోజనం పర్యావరణ హితం లో మేము సైతం అంటూ అరటి ఆకులలో భోజనం చేశారు. అనంతరం కేరింతలు కొడుతూ ఆటలాడుతూ పాటలు పాడుతూ ఫ్యామిలీ నృత్యాలు చేస్తూ జాలీగా గడిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం 15 కుటుంబాలు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి అందరి కుటుంబాలలో జరిగే కార్యక్రమాల కు హాజరు కావడంతో పాటు వనభోజనాలు మరియు కుటుంబ సభ్యులతో కలిపి ఫామిలీటూర్ కూడా వెళ్తున్నామని ఇది మా అందరి కుటుంబాలలో ఎంతో ఆప్యాయతను, అనురాగాన్ని పంచుతుందని అందరి మధ్య అనుబంధాన్ని పెంచుతుందని అందరం కూడా ఆనందంగా, సంతోషంగా గడుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫ్రెండ్స ప్రధాన కార్యదర్శి సమన్వయకర్త గుర్రం వెంకన్న కోశాధికారి రాయిపెల్లి యాకయ్య ,ఫ్యామిలీ ఫ్రెండ్స సభ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి ఎర్ర పూర్ణచందర్, జలగం శ్రీనివాస్ ,ఓలాద్రి మధుకర్ రెడ్డి ,పులి ముత్తిలింగం, ఫైండ్ల రాజు, గోడిశాల రఘు పులి యాక మల్లయ్య, బొడ్డు రమేష్,షేను శ్రీనివాస్, మడిపెద్ది రవి,ఎర్రబోయిన కుమార్‌లతో పాటు కుటుంబ సభ్యులు స్వాతి, సంగీత, విజయమ్మ, వాణి, మాధవి, శ్రీదేవి, శారద, జయ, హైమ, లలిత ,రమ్యకృష్ణ, హరిత, పద్మ ,స్వప్న, అపర్ణ మరియు పిల్లలు పాల్గొన్నారు.

# సవరించిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా నిరసన

**హుజూర్‌నగర్, ఆగస్టు 10 (నినాదం ):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సవరించిన కార్మిక చట్టాలను, రైతు, విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ ఐక్య కార్మిక సంఘాల పిలుపు మేరకు సోమవారం హుజూర్‌నగర్ పట్టణం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు జాతీయ కార్మిక సంఘాల అనుబంధ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోస్టాఫీసు ఎదుట నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నియోజ కవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కు లను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇంటి అచ్చమ్మ, నాయకులు చింతకాయల రాము, ఫ్రూట్ మర్చంట్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్, పార్బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, చింతలపాలెం మండల అధ్యక్షులు చింతిర్యాల రవీందర్, రాజీవ్‌గాంధీ మట్టపల్లి అడ్డ ఆటో యూని యన్ అధ్యక్షులు హబీబ్, పెయిం టింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం వీర య్య, సివిల్ సప్లయ్ యూనియన్ నాయ కులు చింతకాయల వెంకన్న, పంగ నర్సింహా రావు, భూపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడలో జైల్ భరో విజయ వంతం

**తల్లాడ లో భారీ ప్రదర్శన రాస్తారకో చేసిన సిపిఎం సిఐటియూ ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు**




**తల్లాడ, ఆగస్టు 10(నినాదం )**

కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ ప్రజా కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం లో భాగంగా తల్లాడ మండల కేంద్రం లో వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం విజయవంతం ఐనది.ముందుగా తల్లాడలో సోమవారం మెయిన్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి రింగ్ రోడ్ తిరిగి ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రదర్శనగా బస్టాండ్ చేరుకొని బస్టాండ్ ఎదుట భారీ రాస్తారోకో నిర్వహించారు సిపిఎం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి అర్ధగంటకు పైగా ట్రాఫిక్ స్థాశీభించింది రాస్తారోకో చేసిన వారిని ఎస్సై వెంకటకృష్ణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు సామాన్య ప్రజల హక్కులను హరిస్తోందని విమర్శించారు.నాలుగు లేబర్ కొడ్లను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరు తో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కొడుల్ గా మార్చారాని వారు అన్నారు. రోజు వారి పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటలు కి పెంచుకునే అవకాశం యాజమాన్యలకు కల్పించడం సమ్మె హక్కులపై ఆంక్షలు విధించడం కార్మిక సంఘాల గుర్తింపు రీజస్టేషన్ ను కష్ట తరం చేయడం ఉద్యోగ భద్రతను దెబ్బతీయడం వంటి చర్యలు కార్మిక వ్యతిరేక మైనవి అని అన్నారు. రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలి కేంద్ర ప్రభుత్వం అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్ తదితర దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పంధాలు చేసుకోవడం వాళ్ళ దేశియా వ్యవసాయ రంగం పై తీవ్ర ప్రభావం పడుతుంది అని అన్నారు. ఉపాధి హామీ పధకాన్ని కాపాడాలి. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకానికి సంబంధించిన పేరును మార్చడంతో పాటు రాష్టాల వాటాను భారీగా పెంచే చర్యలు చేపట్టడం ద్వారా ఉపాధి హామీ పధకాన్ని బలహీన పరుస్తున్నారని విమర్శిశీచారు. తెలంగాణ లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగు తున్నప్పటికి భవిషత్తులో వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం లేదా విధ్యుత్ చార్జీలు విధించే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. విధ్యుత్ రంగాన్ని క్రమంగాప్రవేటికరించే చర్యలను అడ్డుకోవాలని వ్యవసాయనికి ఉచిత విద్యుత్ ను కొన సాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టె అందుకు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ఐక్యముగా ఉద్యమలకు సిద్ధం కావాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు శీలం పకీరమ్మ జిల్లా నాయకులు శీలం. సత్యనారాయణ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నల్లమోతు మోహన్ రావు,సిఐటియు జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులి కృష్ణయ్య, సిఐటియు మండల నాయకులు షేక్ మస్తాన్,చిర్రా లింగయ్య,ఆశ వర్కర్స్ సీనియర్ నాయకులు తాళ్ల రాణి, గుడిపల్లి కృష్ణ దాడిపల్లి నరేష్, నాయకులు, దూళ్ల ప్రభాకర్ కళ్యాణం కృష్ణయ్య, మన్నేపల్లి రామారావు, అ యినాల రామలింగేశ్వర చల్ల నాగేశ్వరరావు, షేక్ నమ్మేసాయ, జీవరత్నం సురేష్, తదితరులు పాల్గొన్నారు,



# కార్మికుల క్షేమమే ధ్యేయంగా పనిచేసే
# అలుపెరుగని యోధుడు సత్తార్ పాషా

- **ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్**
- **కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో వైభవంగా ఐఎన్‌టీయూసీ నేత సత్తార్ పాషా జన్మదిన వేడుకలు**



**కొత్తగూడెం, ఆగస్టు 10 (నినాదం):**

సింగరేణి పరిధిలోని కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో సోమవారం ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.డి. సత్తార్ పాషా జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. వర్క్ షాప్ ఉద్యోగులు, ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్, పంప్ సెక్షన్లలో ఉద్యోగులు, అప్రెంటిస్‌ల మధ్య సత్తార్ పాషా చేత కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేడుకకు విచ్చేసిన కార్మికులు, అధికారులందరికీ టీ, టిఫిన్లు పంపిణీ చేశారు.

**నీతి, నిజాయితీలకు నిలువుటద్దం సత్తార్ పాషా**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎం.డి. రజాక్, ఇతర వక్తలు మాట్లాడుతూ.. సత్తార్ పాషా ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే అలుపెరుగని యోధుడని కొనియాడారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించి, వైస్ ప్రెసిడెంట్ రజాక్‌తో మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారం లభించే వరకు విశ్రమించని మంచి మనసున్న నాయకుడని ప్రశంసించారు. నీతి, నిజాయితీ, నిబద్ధతలతో సేవలు అందిస్తున్న ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

**భారీగా తరలివచ్చిన అధికారులు, కార్మికులు**

ఈ జన్మదిన వేడుకల్లో వర్క్ షాప్ ఇంజనీర్లు బి. శంకర్, టి. అనిల్, ఏ. ఉపేందర్ బాబు, బ్రాంచ్ కార్యదర్శి మెంగని అశోక్, సూపర్వైజర్లు బి. వెంకట్రాం, యు. రమేష్ బాబు, రోషన్, తారాచంద్, ఇన్చార్జీలు ఎస్.డి. యాకుబుద్దీన్, కరుణాకర్, చందూలాల్, నరేష్, శ్రీకాంత్ శర్మ, ఎస్.కె. రియాజ్, ఎస్.కె. ఖాజా పాషా, కొప్పుల కుమార్, సముద్రాల శ్రీనివాస్, జి.వి.ఎల్. శ్రీనివాస్, ఎం.డి. గౌస్, అజ్గర్ అలీ, రవికుమార్, శ్రీనివాస్, సలిగంటి తిరుపతి, ఎం.డి. రహీం, ఎస్.కె. కరీం, గుంట పరశురాం, చిప్ప నరేష్, కట్ట నరసింహారావు, చంద్రశేఖర్, బింగి గోపాల్, మహేష్, బండి సంపత్, రాజ్ కుమార్ స్వామి, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, తెల్లాకుల రమేష్, కే. వెంకటేశ్వరరావు, పయ్యాల ప్రవీణ్, ఎస్. ప్రభాకర్, బొజ్జ వెంకటస్వామి, పరశు రాములు, గిరిబాబు ప్రసాద్, గుమ్మడి మురళి, గుమ్మడి వీరయ్య, కస్తూరి రమేష్, మహిళా ఉద్యోగులు అనూష, వసంతిక, రమణ, సంధ్యారాణి, ఈశ్వర్, మహేష్, టి.ఆర్.ఎస్. రాజు, సకినాల భాస్కర్, రాజయ్య, ముజాహిద్దీన్, అత్తహర్ పాషా, దుర్గప్రసాద్, సామ్యూల్ సుధాకర్, గోపాల్, వెంకట్, ఐ.ఎస్. సమ్మయ్య, తుమ్మల శ్రీనివాస్, మురళి, కిరణ్, సలిగంటి శ్రీనివాస్, మోహన్ లాల్‌తో పాటు ట్రేడ్ అప్రెంటిస్‌లు కావ్య, అర్చన, అక్షర, రాజశ్రీ, మాన్విత, ప్రమీల, రాణి, భరత్, గుణ, మహేష్, అజీమ్, నవీన్, ప్రవీణ్, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్తార్ పాషాకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు.

## కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కాటారం, ఆగస్టు 10( నినాదం):**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ సీఎం సహాయనిధి లబ్ధిదారులకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెక్కులను పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆడపిల్లల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఘనంగా కుటుంబ సభ్యుల మధ్య మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు

**తల్లాడ, ఆగస్టు 10(నినాదం )**

తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు గత రెండు నెలల క్రితం ఆమెరికా వెళ్లారు. సోమవారం ఆయన పుట్టినరోజు ఆమెరికాలో కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ మండలంలో ఆయన అభిమానులు కార్యకర్తలు చరవాణి ద్వారా వాట్స్ అప్ కాల్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నారుగూడెం, బాలపేట, నరసింహరావు పేట, గోపాలపేట, మండలం లో ఉన్న ఇంకా కొన్ని గ్రామాల్లో దొడ్డ అభిమానులు పుట్టిన రోజు వేడుకలు ఘనంగానిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, కార్యకర్తలకు అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ మీ ప్రేమ అభిమానం ఇలానే ఉండాలని దొడ్డ శ్రీనివాసరావు తెలిపారు.మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ని అభిమానులు ఎప్పుడు వస్తారు అని అడిగితే ఆగస్టు 14 నైట్ హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి వస్తానని అదే నైట్ అన్నారుగూడెం వస్తానని, జెండా వందనం కార్యక్రమంకి గ్రామ పంచాయతీకి హాజరవు తనాని అభిమానులకి తెలపడం జరిగింది.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఆగస్టు 10 (నినాదం):**

భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు ను పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, పలుసం రమేష్, ముద్దసాని కిరణ్ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, శ్రీరాముల నాగరాజు, కొండూరు వెంకటేశం, ఆవుల నరసింహ, బొడిగె లింగస్వామి, అమరేందర్ రెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, కాసుల కృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, బలుగూరి నరేష్ రెడ్డి, బొల్లు కృష్ణ, గంగారం రమేష్, ఆకుల వెంకన్న, పలుసం రాజు, అయిటిపాముల ప్రభాకర్, సోమనబోయిన రమేష్, ఎడవెల్లి శాంతి కుమార్, బుగ్గ మల్లేశం, పోలెపాక సత్యనారాయణ, ఆలకుంట్ల రాజు, శ్రీనివాస్, ఉండాలి వెంకటేశం, బండారి ఎల్లయ్య, యాదయ్య, కృష్ణారెడ్డి, నానమాల ఉప్పలయ్య, బూడిద పాపయ్య, కాశమల్ల శేఖర్, చెవ్వ వెంకటేశం, కాసుల పెద్దులు, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఓరుగంటి స్వామి, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, కూచిమల్ల సుధాకర్, బొడిగె పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.